అడల్ట్స్ ఓన్లీ కథ!

# మనసంతా నువ్వే

**ఎనుగంటి వేణుగోపాల్**

''హలో!''

తీయ తేనియ:ల్లు కురిసినట్లు వినిపించిన ఆ స్వర మధురిమ వైపు తల పైకెత్తి చూశాడు.

ఎదురుగా మెరుపుతీగలాంటి అమ్మాయి. మేఘమాలికల మాటు నుంచి కదలి వచ్చిన గంధర్వకన్యలా వుంది.

సంగీత విభావరిలా గాజుల గల గలలు.

ఆమె చేసిన విష్‌కి రె స్పాండవకుండా ''వావ్! వాటె ఫిగర్'' అ నుకున్నాడు మనసులో.

''సునయన్ మీరే కదూ'' అడి గింది అందాలభామ కిలకి నవ్వుతూ.

ఒక సుస్వరం ఆమె అధర వీణి మెపై శ్రుతి చేసినట్లయ్యింది ఆమె అలా మధురంగా నవ్వు తుంటే.

ఆమె మెడవొంపు కింది భాగాన తప్పాడు తున్నా తన దృష్టిని అతి కష్టం మీద మరోవైపు తిప్పుకుంటూ-

''చే...నేనేనండీ! ఎలా పోల్చుకు న్నారు?'' అని కాస్త తత్తర పడుతూ.

''నువ్వు మీరలా కళ్లార్పకుండా చూస్తుంటే మీరే సునయన్ అయి వుంటారనుకున్నా'' అంది కొంటెగా.

ఆమె ఎక్స్‌రే కళ్లకి తన మనసుపొరలు చిక్కినందుకు కలవరపడ్డాడు.

అయినా తన ఫీలింగ్స్‌ని ... ము కుంటూ ''మీరు'' అంటూ ప్రశ్నార్థకంగా ముఖం పెట్టాడు.

''మీ పక్కింటి సరోజ ఆంటీకి మేనకోడలినవు తాను. మాది జగిత్యాల. మీలా నేను కూడా గ్రూప్స్‌కి ప్రిపేర్ అవుతు న్నాను. సిటీలో అయితే స్టడీ మెటీరియల్ దొరుకుతుందని ఇక్కడికొచ్చాను'' అంటూ తన గురించి టక టకా చెప్పేసింది.

ఆమె చొరవకి అబ్బురపడుతూ ''ఎగ్జామ్ వరకూ ఇక్కడే ఉండి పోతారా?'' అనడిగాడు చనువుగా.

''అందుకే కదండీ ఇక్కడి కొచ్చింది'' అందామె.

''నా పేరు, వివరాలు తెల్సుకుని వచ్చారు. ఇంతకీ మీ పేరేంటో చెప్ప లేదు'' అడిగాడతను.

తన ఎర్రని పెదాల్ని నాలుకతో ఒకసారి తడిచేసుకుంటూ చెప్పింది

''పులకిత''

షాకయ్యాడు వింటూనే. పేరు కొత్తగా, గమ్మత్తుగా వుంది. అమ్మాయి కూడా మత్తుగా వుంది.

కాలిక్యులేట్ చేసి మరీ పరువా లన్నీ ఆమె మేనికి తగిలించినట్లు పర్ఫెక్ట్‌గా వుంది. ఎర్రగా మరగ కాచిన పాల మీగడ రంగులో మెరిసిపోతూ మగ వానికి సవాల్ విసురుతున్నట్లు



ఎత్తుగా, బలంగా, ఆకర్షణీయంగా వుంది.

''మీది ఎమ్మెస్సీ మ్యాథ్స్ ఫస్టయ్యిందటగా. నేనీ సంవత్సరమే సైన్స్‌లో డిగ్రీ పట్టా పుచ్చుకున్నాను. బి.ఇడ్., పి.జి.లు ఇంట్రెస్ట్ అనిపించక ఎంట్రన్స్‌లు రాయలేదు. అందుకని గ్రూప్స్‌కి ప్రిపేర్ అవుతున్నాను. గ్రూప్ వన్‌కి ఎయిమ్ పెట్టుకుంటే ఎట్‌లీస్ట్ గ్రూప్ ఫోర్త్ క్యాటగిరీ ఉద్యోగమన్నా కొట్టకపోతానా అని'' అంది గలగలా నవ్వుతూ.

ఆమె సౌందర్య వీక్షణలో మునిగిపోయాడతను. మళ్ళీ తనే అంది.

''ఐ వాంట్ యువర్ కో ఆపరేషన్ ఫర్ ప్రిపరేషన్''.

''వైనాట్? తప్పకుండా సహకరిస్తాను. యు మే క్లియర్ యువర్ డౌట్స్ ఎట్ ఎనీ టైమ్'' అన్నాడు.

''థాంక్స్. అత్తయ్య ఎదురుచూస్తుంటుంది. మళ్ళీ వస్తాను. బై!'' అంటూ వెళ్ళిపోయింది వయ్యారంగా నడుచుకుంటూ.

సునయన్ చూస్తుండిపోయాడామెనలాగే రెప్పార్పకుండా.

★★★

రోజులు గడుస్తున్నాయి.

కంబైన్డ్ స్టడీ. డిస్కషన్స్. పులకితకి ప్లసవుతోంది. ప్రిపరేషన్ గ్రాఫ్ బాగా పెరిగింది. సునయన్ ఎంత జీనియస్సో ఒకటిరెండు రోజుల్లోనే అర్థమైపోయిందామెకు. కదిపితే చాలు సబ్జెక్ట్‌ని ధారాళంగా విశదపరుస్తాడు.

''ఏం చదువుతున్నారు?'' అంటూ పిల్ల తెమ్మెరలా సునయన్‌గదిలోకి వచ్చింది పులకిత.

ఆమె ఆగమనం శీతల సమీర సమానమైంది.

పుస్తకం మూసి ఆమెకి చూపాడు. దాన్ని చూడగానే ఆమె చూపులు ఆశ్చర్య సమ్మేళితాలయ్యాయి.

తత్తరపడింది ఏం మాట్లాడాలో తెలీక. తొట్రుపడింది దృష్టినెటు సారించాలో తోచక.

గభాల్న చూపులు నేల వాల్చింది.

''మీరిలాంటివి కూడా చదువుతారా?'' అనడిగింది తలెత్తకుండానే.

''ఏం చదవకూడదా?'' అన్నాడతను కవ్వింపుగా.

''ఈ సమయంలోనా?''

''సరసానికి సమయం, శృంగార పుస్తకపఠనానికి సందర్భం ఉండాలా?'' అంటూ చురుగ్గా చూసాడామె వంక.

ఆమె మోము ముడుచుకుపోయింది. తనువు తుళ్ళిపడింది.

''కానిప్పుడు మీ చేతిలో ఉండాల్సినవి అవి కావు. గ్రూప్ కోసం మీరెంచుకున్న కెమిస్ట్రీనో.. జీ.కె.నో మీరు చదవాల్సినవి. అయినా ఎందుకలా అనవసరంగా సమయాన్ని వృధా చేసుకుంటారు. ఇలాంటి బుక్స్ చదువుతూ?'' ఆమె చూపుల్లో తీక్షణత చోటుచేసుకుంది.

''ఎప్పుడూ ఆ చదువే అంటే ఎలా? జస్ట్.. రిలాక్సేషన్..మానసికోల్లాసం కోసం'' అన్నాడు. ఆమె వైపు వలపు చూపుల్ని విసురుతూ.

''ఓ..ఐసీ! అయినా మీ ఇష్టాయిష్టాలతో నాకు జోక్యమేంటీ? సారీ. దట్స్ యువర్ టేస్ట్. నా మాటంటే గౌరవం లేనప్పుడు నేనిక్కడుండడం దేనికి. బై! వెళ్ళొస్తాను'' అంది అక్కడి నుండి నిష్క్రమించబోతూ.



బ్లాక్ అండ్ వైట్‌లో
బుజ్జి బుజ్జి పాపాయి
కలర్‌ఫుల్ సీన్లో
షూటింగ్‌కి
కదం తొక్కుతున్న
సిపాయి
బుజ్జి అమీషా ముద్దుగా
ఉంది కదూ.
-గీతా శ్రీనివాస్



ఆమె కనుపాపల ఉపరితలాలపై ఆవిష్కృతమైన చిరుకోపానికి బెదిరిపోయాడు.

ఏమనుకున్నాడో ''నీ కిష్టం లేదన్నావుగా. మళ్ళీ చదవను'' అన్నాడు.

ఆగలేదామె. వెనుతిరిగింది.

''ఎప్పటికీ చదవనని చెబుతున్నాగా..'' గొంతు చించుకొని చెప్పాడు.

పట్టించుకోలేదామె. వెళ్ళిపోయింది. అతడికి కన్పించే అవకాశం లేదుగానీ విసురుగా వెళ్ళిపోతున్న పులకిత పెదాలు చిరునవ్వుతో విచ్చుకున్నాయి.

★★★

గత సంఘటన మరచిపోయి పులకిత ఎప్పట్లా సునయన్ ఇంటికి వచ్చింది. ఆమె అతడి గుండెల్లో సవ్వడి రేపింది.

''రియల్లీ యు ఆర్ డిఫరెంట్'' అంది సునయన్ పక్కన కూచుంటూ.

''ఎందుకూ?'' అనడిగాడు ఆశ్చర్యంగా.

''రోజులో ఒక గంట సేపైనా పవిత్ర దేవాలయ ప్రాంగణంలో చదువుకునే మీ అలవాటు రియల్లీ గుడ్'' అంది మెచ్చుకోలుగా.

''ఈ విషయం ఎలా తెలుసు?'' అంటూ ప్రశ్నించాడు.

''ఇంతక్రితం మీ కోసం వచ్చి వెళ్ళాను. మీరింట్లో లేరుగా. ఎటు వెళ్ళిందీ ఆంటీ చెప్పారు'' అంది.

సన్నగా నవ్వాడు.

''నాకిది చిన్నప్పటి నుండి అలవాటైన అలవాటు. ఫిఫ్త్ క్లాసులో వుండగా మా నాన్నగారడిగిన ఇంగ్లీషు వర్డ్స్‌కి స్పెల్లింగ్ చెప్పకపోతే చీవాట్లేస్తూ ఆయన ఇచ్చిన ఆలోచన ఇది. నా ఎడ్యుకేషన్‌కి టర్నింగ్ పాయింట్ కూడాను. ఇప్పటికీ ఆచరిస్తున్నాను.''

''ప్రశాంత వాతావరణంలో చదువు పరిమళిస్తుంది. వెరీ నైస్.''

''థాంక్స్''

''ఈ విషయం నాకిన్నాళ్ళూ చెప్పలేదేం?''

''ఒక వ్యక్తి గుడ్ హేబిట్స్‌కి ముందుగా అతడి బలహీనతలే బయటపడతాయంటారు సన్నిహితుల దగ్గర.''

ఆ టాపిక్ పొడిగించలేదామె. అక్కడితో ఆపేసింది.

ఇద్దరిమధ్యా సబ్జెక్ట్ డిస్కషన్ స్టార్టయ్యింది.

కానీ ఈ వేళెందుకో సునయ ి మనసు గాడి తప్పింది. అన్యమనస్కంగానే డిస్కషన్ చేస్తున్నాడామెతో. ఇం లో అతడి కంటపడిందొక దృశ్యం.

పులకిత పైట తొలగిపోయి ంది. నాడీ వేగం హెచ్చిందతనిలో. భావో ద్వేగితుడయ్యాడు. ఆమె చూస కోలేదు. కొంగు సవరించుకోలేదు.

కానీ అతను చూస్తున్నాడు బగా. ఎత్తైన పర్వతశ్రేణుల్లాంటి పులకిత గుండెలు అతడి గుండెలో అలజ రేపుతున్నాయి.

ఒక స్త్రీ ఎద అందాల్ని అంత ద్గరగా ఎప్పుడూ చూడని అతను టెన్షయి పోయాడు. దృష్టి మ ల్చుకోలేకపోతున్నాడు.

సునయన్ చూపుల్లోని మా ) పులకితని ఆశ్చర్యపరిచింది. అతడి కళ్ళ లోని కాంక్ష పసిగట్టి గాబరాగా చ సుకుంది తనని తాను.

చప్పున పైట సర్దుకొని లేచి లబడింది. అతడి పరిస్థితి అర్ధమై కంగారు పడిందామె. ఏం మాట్లాడాలో లియలేదు. తాను వెంట తెచ్చుకున్న బుక్స్ సైతం వదిలేసి హడావుడి వెళ్ళిపోయిందక్కడి నుండి. సునయన్ మనసంతా పులకిత రూపం ఆక్ర ిస్తుంటే చాలాసేపు విరహంతో వేగిపో యాడు.

★ ★ ★

ఒకటి రెండు రోజులు గడిచా యి.

పులకిత మళ్ళీ కలవలేదు. క పం తన బుక్స్ తీసుకెళ్ళడానికైనా రాలేదు. వాటిని తీసుకొని తనే వాళ్ళింటికి బయల్దేరాడు.

అప్పుడు సమయం సాయంత్ర ం నాలుగవుతోంది.

అతనికి అలవాటైన గదులే క క డ్రాయింగ్‌రూమ్ నుండి హాల్లోకి నడి చాడు. సరోజా ఆంటీని పిలవబో యి మానుకున్నాడు. ఆ ఇంట్లో అతని కంత చనువుంది కాబట్టే హాల్లో ండి వంటింట్లోకి వెళ్ళాడు.

అక్కడ కూడా ఎవ్వరూ లేర .

''ఏటు వెళ్ళారబ్బా?'' అను కుంటూ వెనక్కి వెళ్ళబోతున్న వాడల్లా చివరి ప్రయత్నంగా బెడ్‌రూమ్ ప కదిలాడు.

తలుపులు తెరిచే వున్నాయి. ంగి చూశాడు. పులకిత కన్పించింది. మామూలుగా కాదు. పడుకుని ందామె. ధైర్యం చేసి లోపలికి అడుగుపె ట్టాడు. అక్కడ కన్పించిన దృశ్య చూసి మతిపోయిందతనికి.

మంచంపై పడుకొని వున్న పు త పైట కాస్త తొలగిపోయి వుంది. వదిలీ వదిలి అలసి సొలసి ని రలోకి జారిన జాడ చెబుతోంది. ఆమె పొట్టపైన బోర్లించి వున్న పుస్తకం మోకాళ్ళ వరకూ చీర స్థానభ్రంశం చెంది ఆమె మృదువైన కాళ్ళు బహిర్గతమ తూ సునయన్‌ని ఊరిస్తున్నాయి.

ఆ శృంగార భంగిమ అతడిని రెచ్చగొడుతోంది.

స్థితి మరచి..మైమరచి..కమ ర మైకంలో అడుగులో అడుగు వేసు కుంటూ ఆమెకి దగ్గరగా వెళ్ళాడ .

కాస్త వంగి..ఎర్రని ఆపిల్ పం క రంగుని అద్దినట్లు మిస మిసలాడిపో తున్న ఆమె లేలేత అధరాల్ని సు రంగా చుంబించి వదిలాడు.

ఆ స్పర్శకి ఆమెకి స్పృహ రా దు. నిద్రావస్థలో వే ఎదు ప్రకంపన. స గా మూల్గుతూ తలని కాస్త ప్రక్కకి దిలిం చింది. విరహత్వం ఆవరిస్తోందత . మెల్లిగా కుడి చేయెత్తి ఆమెని సు తంగా తాకాడు. అదిగో అప్పుడు ఉలిక్కి దుతూ నిద్రమండి మేల్కొంది ల కిత. అదురుపాటుగా చూసిందత న్ని.

''ఏయ్..ఏమిటీ నువ్వు చేస న పని?'' లేచి పైట సర్దుకుంటూ రిచిం దామె.

''ఐ..లైక్ యూ..'' అన్నాడతను. అతడి గొంతులో మత్తు. కళ్ళల్లో కోరిక.

''యూ షటప్!'' ఆమె స్వరంలో తీవ్రత.

కళ్ళు నిప్పుకణికలయ్యాయి. ఆమె ఊహించనిదిది.

''ఐసీ గెటవుట్ ఫ్రమ్ హియర్..'' ఆవేశంతో ఊగిపోయింది.

''పులకితా నే చెప్పేది విను..'' అతడి స్వరంలో అర్థింపు.

''ప్లీజ్! సునయన్. వెళ్ళిపో ఇక్కడి నుండి. అత్తయ్యా వాళ్ళు వస్తే బాగోదు. ఆల్రెడీ మా బావతో నాకు ఎంగేజ్‌మెంట్ కూడా అయ్యింది. పెళ్ళి కావాల్సిన దాన్ని..ప్లీజ్'' జాలిగా వేడుకుంది రెండు చేతులు జోడించి మరీ.

అది విని అదిరిపడ్డాడు. క్షణంలో మత్తు వదలి మనిషి చల్లబడ్డాడు. వివేచన మేల్కొందతనిలో.

ఒకరికి చెందాల్సింది..తను పొందాలనుకోవడం..ఆ ఆలోచనే అతన్ని ఇబ్బందిలోకి నెట్టేసింది. మారు మాట్లాడకుండా తలొంచుకుని బయటపడ్డాడా ఇంట్లోంచి. ఈ సంఘటన జరిగాక-

పులకిత తన ఊరికి తిరిగి వెళ్ళిపోయిందని తెలిసింది సునయన్‌కి.

ఆమె జ్ఞాపకాల్ని క్రమక్రమంగా తుడిచేసుకుంటూ..సీరియస్‌గా గ్రూప్ వన్‌కి ప్రిపేరవసాగాడు.

★ ★ ★

మూడు సంవత్సరాల అనంతరం.

గ్రూప్ వన్‌కి సంబంధించిన ప్రిలిమినరీ, మెయిన్స్ టెస్ట్‌లన్నీ పూర్తయ్యాయి. సునయన్ ఇంటర్వ్యూ ఫేస్ చేశాడు. రిజల్ట్స్ కూడా వచ్చాయి. సెలెక్టయ్యాడతను. జిల్లా సబ్ కలెక్టర్‌గా ఆర్డర్ రావాల్సి వుంది.

బంధువుల నుండి వస్తున్న ఒత్తిడికి పోస్టింగ్ వచ్చేలోగా సునయన్‌కి మ్యారేజ్ ఫిక్స్ చేయాలని డిసైడ్ చేసారతని పేరెంట్స్. ఈ నేపథ్యంలో పెళ్ళి చూపులకి వెళ్ళడానికి ఇంట్లో వాళ్ళంతా రెడీ అవుతున్నారు.

అలాంటి తరుణంలో పోస్ట్‌మేన్ ఒక రిజిస్టర్డ్ లెటర్‌ని సునయన్‌కు ఇచ్చి వెళ్ళాడు. చూస్తూనే తెలుస్తోంది. ఆర్డర్ కాదు, మరి ఎక్కడి నుండి వచ్చిందీ ఉత్తరం? ప్రశ్నించుకుంటూ దాన్ని ఓపెన్ చేశాడు.

అంతే! గుండె లోతుల్లోంచి ఒక జ్ఞాపకం కదలి కెరటమై ఎగిసిపడింది. రెప్పపాటు కాలం రక్తప్రసరణ స్తంభించిందతనిలో.

ఆ అక్షరాల వెంట అతడి చూపులు పరుగెత్తాయ్ ఆతృతగా.

''సునయన్..నిన్నారోజు హర్ట్ చేశాను. అలా చేసి వుండకపోతే నీవు శృంగార మోహంలో పడి..నా ధ్యాసతోనే గడిపేవాడివి. అందుకే నీపై ఇష్టాన్ని నాలోనే దాచేసుకుని..లేని బావతో పెళ్ళి నిశ్చయమైనట్లు అబద్ధం ఆడాను. నీ కనుల ముందు నే కదలాడుతుంటే నీ చదువుసాగదని నా నీడ సైతం నీ మీద పడకుండా దూరంగా వెళ్ళిపోయాను.

బట్. సునయన్. నా మనసంతా నువ్వే!

అప్పుడూ..ఇప్పుడూ..ఎప్పటికీ..!!

నీ పిలుపు కోసం నిరీక్షిస్తూ

-పులకిత''

నిరుత్తరుడయ్యాడా ఉత్తరాన్ని చూసి. క్షణం ఆలస్యం చేయదల్చుకో లేదు. తండ్రి చెంతకు పరుగెత్తాడు. పులకిత గురించి చెప్పి, ఒప్పించి..పెళ్ళి చూపుల ప్రోగ్రామ్ క్యాన్సిల్ చేయించాడు. ఆదుర్దాగా అదురుతున్న గుండెతో టెలిఫోన్ వైపు కదిలాడు. లెటర్‌లోని పులకిత ఇచ్చిన నెంబర్‌కి డయల్ చేసి..నా జీవితం నీతోనేనని చెప్పడానికి. ☆

